నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

ములుగు
జయశంకర్ భూపాలపల్లి

మంగళవారం 31 అక్టోబర్ 2023
TUESDAY, OCTOBER 31, 2023
MULUGU
JAYASHANKAR BHUPALPALLY
పేజీలు : 12
PAGES



తాడ్వాయి మండలం బయ్యక్కపేటలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి

# తాడ్వాయి ఉద్యమాల పురిటిగడ్డ

కాంగ్రెస్ గూండాలకు భయపడేదిలేదు

- బీఆర్ఎస్‌తోనే పేదల ఆర్థికాభివృద్ధి సాధ్యం
- గిరిజనేతరులకు పట్టాలిస్తాం
- ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం.. ములుగు అభ్యర్థి నాగజ్యోతి
- మేడారంలో తల్లులకు పూజలు.. ఇంటింటా ప్రచారం చేసిన 'బడే'

8

# పాలకున్ని కాదు సేవకున్ని..

సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

- పథకాలను ప్రజలకు వివరించాలి.. బీఆర్ఎస్ అంటే ప్రజలకు భరోసా
- కాంగ్రెస్, బీజేపీ అంటే దగా.. భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి.. మ్యానిఫెస్టోను ఇంటింటికీ తీసుకెళ్లాలి
- నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి బస్వరాజు సారయ్య

8




భూపాలపల్లి మండలం రాంపూర్‌లో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి



# సమ్మేళనాలు సక్సెస్

భూపాలపల్లి బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్

- సమన్వయంతో ముందుకు సాగుతున్న కార్యకర్తలు
- గులాబీ గూటికి హస్తం, కమలం నాయకులు
- ఒకే రోజు కాంగ్రెస్, బీజేపీని వీడిన 500 మంది
- కొనసాగుతున్న చేరికల పరంపర
- ప్రచారానికి రానున్న ఎమ్మెల్సీ సిరికొండ
- గౌతమ్‌రెడ్డి వెంట నడుస్తున్న యూత్

2లో

ఆత్మీయ సమ్మేళనాలు బీఆర్ఎస్‌కు సత్ఫలితాలను ఇస్తున్నాయి. స్వయంగా భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరణారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షురాలు జ్యోతి, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి సారయ్య సమ్మేళనాల్లో నేతలు, కార్యకర్తలకు మేమున్నామంటూ ఒకేతాటిపై నడిపిస్తున్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో పత్రాలతో గడపగడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్, బీజేపీ నుంచి నాయకులు, కార్యకర్తలు గులాబీ గూటికి చేరుతున్నారు. యూత్ నాయకులు, అనుబంధ సంఘ యూత్ నాయకులను రాష్ట్ర యూత్ నాయకుడు గౌతమ్‌రెడ్డి కలుపుకొనిపోతూ బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తున్నారు. అంతేకాకుండా త్వరలోనే ఎన్నికల ప్రచారానికి వస్తానని ఎమ్మెల్సీ మధుసూదనాచారి చెప్పడంతో బీఆర్ఎస్‌లో జోష్ కనిపిస్తున్నది. *- జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 30(నమస్తే తెలంగాణ)*

కాంగ్రెస్‌లో టికెట్ ఆశించి భంగపడ్డ నేతలు పోటీలో తగ్గేదే లేదని తెగేసి చెబుతున్నారు. ఆ పార్టీ రెండో జాబితా వెలువడినకాన్నుంచి అసంతృప్తితో రగిలిపోతున్న ఆశావహులు, పార్టీ పెద్దలు బుజ్జగించినా ససేమిరా అంటున్నారు. ఇన్నాళ్లూ పార్టీ కోసం పని చేసిన తమను కాదని, అప్పటికప్పుడు చేరిన వారికి పెద్దపీట వేయడంపై తీవ్రంగా మండిపడుతున్నారు. తమ అనుచరులు, కార్యకర్తలతో సమావేశమవుతూనే భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటున్నారు. వరంగల్ పశ్చిమం నుంచి జంగా రాఘవరెడ్డి, హుస్నాబాద్ నుంచి అల్లిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి పోటీలో ఉండేందుకే నిర్ణయించుకున్నారు. మరోవైపు వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, మహబూబాబాద్ నియోజకవర్గాల్లోనూ అసంతృప్త నేతలు కాంగ్రెస్‌తో అంటీ ముట్టన్నట్లుగానే వ్యవహరిస్తున్నారు.

*- వరంగల్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

IV

# తగ్గేదే లేదట..!

పోటీలోనే ఉంటామంటున్న భంగపాటు నేతలు

- అసంతృప్తి సెగలతో కాలుతున్న కాంగ్రెస్సు
- పశ్చిమంలో నేనే : జంగా.. వర్ధన్నపేట టికెట్ నాదే : నమిండ్ల
- అసంతృప్తిలోనే ఇనుగాల, ఎర్రంరెడ్డి
- వరంగల్ తూర్పు, మానుకోటలోనూ ఇదే తీరు
- హుస్నాబాద్‌లో స్వతంత్రంగా పోటీకి అల్లిరెడ్డి సిద్ధం!?



# భద్రాచలం అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం



కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరుతున్న భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్

- వెంకట్రావును ఎమ్మెల్యేగా గెలిపించుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం
- ఎమ్మెల్సీ, భద్రాచలం ఎన్నికల ఇన్‌చార్జి తాత మధుసూదన్
- ఎన్ని కుతంత్రాలు చేసినా ప్రజలు మాతోనే ఉన్నారు
- ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు

8